క్లుప్తంగా

దేశ నాయకుల పుస్తకాలు పంపిణీ



పెద్దకొత్తపల్లి: జొన్నలబొగుడ ప్రాథమికోన్నత పాఠశాలలో గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మహేంద్రనాథ్ పుస్తకాలను బుధవారం మాజీ డీఐజీ రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయుడు రాములు నాయక్, డా రాఘవులు పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శివలీల, ముస్తక్‌అహ్మద్ పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

తెలకపల్లి: మండలంలోని శ్రీముక దుర్గాదేవి ఆలయంలో బుధవారం అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు మరోజు ఉమాపతాచార్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దల పండుగ

తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు మహాలయ అమావాస్య సందర్భంగా బుధవారం పెద్దల పండుగను నిర్వహించారు. పూర్వీకులకు ప్రత్యేకంగా నైవేద్యం సమర్పించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

బల్మూర్: ఉపాధిహామీ పథకం పనులపై గ్రామసభలో ప్రశ్నించిన వారిపై దౌర్జన్యానికి దిగిన ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు బుధవారం మాజీ సర్పంచ్ విష్ణు, కసుప వెంకటస్వామి, రమేష్, హంక్యానాయక్, కొండల్, బిక్యానాయక్‌లు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన ఉపాధి పనులపై ప్రత్యేక విచారణ చేయాలని కోరారు.

అంబులెన్సులో ప్రసవం

అచ్చంపేట రూరల్: మండలంలోని దుబ్బతండాకు చెందిన గర్భిణీ ముడావత్ సిరికి మంగళవారం రాత్రి పురిటి నొప్పులు అధికం కావడంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్సుకు ఫోన్ చేశారు. దీంతో 108 వాహనం గ్రామానికి చేరుకొని గర్భిణీని అచ్చంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో గర్భిణీ సాధారణ కాన్పు అయ్యింది. మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. అంబులెన్సు పైలట్ శ్యామ్‌రాజు, ఈఎంటీ ఆంజనేయులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీను, ఉన్నారు.

చేనేత వస్త్రాల కొనుగోలు



కల్వకుర్తిరూరల్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నడ్డా పిలుపు మేరకు బుధవారం పట్టణ బీజేపీ నాయకులు చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం సేవా పక్వాడా కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గ ప్రసాద్, కృష్ణ గౌడ్, నర్సింహా, రవిగౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

కల్వకుర్తిరూరల్: స్వామి వివేకానంద సేవాబృందం ఆధ్వర్యంలో యువకులు బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో ఉన్న చెత్తా చెదారాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. శివకుమార్, లక్ష్మీనరసింహ, గౌతం, హర్షిత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడికి సన్మానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని వెంకటాపూర్ తండా గ్రామ పంచాయతీలో బుధవారం స్వచ్ఛభారత్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుడు లక్ష్మణ్‌ను ప్రత్యేకాధికారి సురేష్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత భవనంలో విశ్రాంత ఉద్యోగులకు లయన్స్‌క్లబ్ అచ్చంపేట ఆధ్వర్యంలో బుధవారం ఆటల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చినవారికి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మోక్తాల వెంకటేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్, కోశాధికారి శివశంకర్, శ్రీనివాస్, విజయ్ కుమార్, బాలాజీ, రమేష్, నరేష్, వినోద్ పాల్గొన్నారు.



వెల్దండలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో..



బిజినేపల్లిలో..



పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో..



నాగర్‌కర్నూల్‌లో..

గాంధీజీ ఆశయాలు సాధిద్దాం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ, పలు రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు గాంధీజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అచ్చంపేట, వెల్దండలో ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి మహాత్ముడి సేవలను కొనియాడారు. గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. అదేవిధంగా కల్వకుర్తి, తెలకపల్లి, కొల్లాపూర్, బిజినేపల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, చారకొండ, బల్మూరు, ఉప్పునుంతల, దోమలపెంట, అమ్రాబాద్, తాడూరు, పెంట్లవెల్లి, లింగాల మండలాల్లో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా కల్వకుర్తి మున్సిపాలిటీలో లాల్‌బహదూర్‌శాస్త్రికి నివాళులర్పించారు.



కల్వకుర్తిలో..



కోడేరులో..



అచ్చంపేటలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఉప్పునుంతలలో..



కొల్లాపూర్ గాంధీ హైస్కూల్‌లో..



చారకొండలో..



ఈగలపెంటలో నివాళులర్పిస్తున్న భూగర్భ విద్యుత్ కేంద్రం అధికారులు, ఉద్యోగులు



అమ్రాబాద్‌లో..



లింగాలలో..



తాడూరులో..

సుదర్శన్‌రావు జీవితం ఆదర్శం

నాగర్‌కర్నూల్: స్వాతంత్ర్య సమరయోధుడు పెంటమరాజు సుదర్శన్ రావు జీవితం ఆదర్శమని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ రమేష్ బాబు రచించిన సుదర్శన్ రావు 'మన గాంధీ' స్మారక సంచికను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. సాంఘిక దురాచార నిర్మూలనకు, బడుగు, బలహీనవర్గాల విద్యాభివృద్ధికి సుదర్శన్‌రావు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు హాకీం మురళి, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి, పి.అబ్దుల్లా ఖాన్, జీవీ సుబ్బారావు, వార్డెన్ చెన్నయ్య, జెట్టిధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, రాంచందర్ రావు, ఐద్వా నాయకురాలు కందికొండ గీతమ్మ, చింతలపల్లి భాస్కర్ రావు, శరత్ బాపూజీ, పుస్తక సమీక్షకులు పి.వహీద్ ఖాన్, పార్ధసారధి గోపికృష్ణ, అరుణ, రేణుక, సమన్వయ కర్త వనపట్ల సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



మన గాంధీ స్మారక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నెలలో అసంపూర్తి రోడ్లను పూర్తి చేస్తాం

పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న రహదారులను ఒక నెలలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం 24వ వార్డులో రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నీటి, విద్యుత్ సమస్య లేకుండా చూస్తానన్నారు. కౌన్సిలర్లు నిజాముద్దీన్, జక్కా రాజ్ కుమార్‌రెడ్డి, సునేంద్ర, పద్మ, మాజీ ఎంపీటీసీ రమణ రావు, సలీం, హబీబ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: తాడూరు మండలంలోని బలాన్‌పల్లిలో, బల్మూరు మండల కేంద్రంతో పాటు గోదల్, వెల్దండ, లింగాల మండలాల దారారం, చారకొండ, జూపల్లి, సిర్సనగండ్ల, తిమ్మాయిపల్లి, గోకారం, సారంబండతండాలో బుధవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధిపై తీర్మానాలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో వెల్దండ ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, తాడూరు ఎంపీఓ బ్రహ్మాచారి, బల్మూరు ఎంపీడీఓ రాఘవులు, లింగాల ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ ఇమాంఅలీ, చారకొండ ప్రత్యేక అధికారి ఇసాక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో కళాశాల విద్యార్థులు బతుకమ్మను అందంగా పేర్చి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలను స్థానిక కేసరి సముద్రంలో నిమజ్జనం చేశారు.అధ్యాపకులు వనిత, ఉమాదేవి, శైలజ, ఆశాభేగం తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మహిళలు, ఆయా పాఠశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.



ఆటో డ్రైవర్లకు ఆదుకోవాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇచ్చి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు టంగుటూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కుమ్మెర ఆటో స్టాండ్ దగ్గర ఆటో కార్మికుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలని, ప్రమాదబీమాను రూ.10 లక్షలకు పెంచాలన్నారు. మారేడు శివశంకర్, ఆటో యూనియన్ నాయకులు బంగారయ్య, రజాక్, భీమయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గాయత్రి హోమం

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞాన సరస్వతి దేవాలయం గోశాలలో శాస్త్రోక్తంగా మహాలయ అమావాస్య గాయత్రి హోమం నిర్వహించారు. సహస్ర యజ్ఞ సమితి అధ్యక్షుడు భూత్పూర్ కృష్ణయ్య, కార్యదర్శులు కటకం విజయ్‌కుమార్, ఫణికుమార్ ఆధ్వర్యంలో హోమం ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. దొడ్ల నారాయణరెడ్డి, ఎలిమె ఈశ్వరయ్య, మిడిదొడ్డి శంకర్, ఈశ్వర్, రామ్మోహన్, విజయ్ కుమార్, దొడ్ల లక్ష్మారెడ్డి, సృజన, కమతం భూపాల్ రెడ్డి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రభుత్వం ప్రాధాన్యం

కల్వకుర్తి టౌన్: స్వచ్ఛతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సీహెచ్‌సీలో స్వచ్ఛ కల్వకుర్తి-స్వచ్ఛ ఆస్పత్రి కార్యక్రమంలో ఆయన హాజరై పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శివరాం, వైద్యులు, నర్సులు, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



పెంట్లవెల్లి: అర్హులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి పర్వతాలు డిమాండ్ చేశారు. మండలంలోని జటప్రోల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంట్లవెల్లి సహకార సొసైటీలో 499 మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. రైతు భరోసాను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ శ్రీనివాసులు, ఈశ్వర్, హనుమంతు, శ్రీనివాసులు, తిమ్మస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈఓకు వినతి



తెలకపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ బుధవారం గ్రామ పంచాయతీ ఈఓ భాస్కర్‌కు అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా అందులో రెండింటికి మాత్రమే ప్రభుత్వ భవనాలు ఉన్నాయని తెలిపారు. అద్దె భవనాలకు రూ.500 మాత్రమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. అనంతరం బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, అక్సరి, రాధా, రామచంద్రమ్మ, పర్వత్‌బేగం, నీలమ్మ, విజయ, లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, లక్ష్మమ్మ, భాగ్యశ్రీ, గన్నోజు భాగ్య, సృజన తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు అన్నారు. పట్టణంలోని నేషనల్ హైస్కూల్‌లో మంగళవారం రాత్రి విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో సైన్స్ డ్రామా, జానపద నృత్య పోటీలు నిర్వహించారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫోద్దీన్, జడ్జి సురేష్‌బాబు, మురళీధర్‌రావు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు



తాడూరులో ఏర్పాటు చేసిన మండపం



కల్వకుర్తిలో వాసవీమాత ఆలయం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నేటి నుంచి 9 రోజుల పాటు దసరా నవరాత్రి ఉత్సవాలు కొనసాగనున్నాయి. అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు దేవాలయ ట్రస్టు చైర్మన్ రమేష్ బాబు చెప్పారు.

మొదటిరోజు గజలక్ష్మిగా..

తొలిరోజు గురువారం అమ్మవారు గజలక్ష్మిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. శుక్రవారం వాసవీమాతను ధనలక్ష్మిగా అలంకరించనున్నారు. 5న అన్నపూర్ణాదేవి, 6వ తేదీన రాజారాజేశ్వరీ, 7వ తేదీన లలితా దేవి, 8న బాలాత్రిపురసుందరి, 9న సరస్వతి, 10 దుర్గాదేవి, 11న మహిషాసుర మర్దిని, 12న వాసవీమాతగా దర్శనమివ్వనున్నారు.

ముస్తాబవుతున్న మండపాలు

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం దుర్గామాత ఉత్సవాలకు మండపాలు ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా కుప్పగండ్లలో శివనాగ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కేరళ అయ్యప్ప మండపం అలంకరణ చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 3 నుంచి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారు వివిధ రూపంలో దర్శనమిస్తారన్నారు.

తాడూరు: ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయా కూడలిలో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేస్తున్నారు.

కాంగ్రెస్ పతనం ఖాయం



వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని సూర్యలత కాటన్ మిల్లులో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిపై బీఆర్‌ఎస్ అభ్యర్థి సూర్యప్రకాష్ గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి మోసం చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చడం దారుణమన్నారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, దశరథ్‌నాయక్, నిరంజన్, తిరుమల్‌రావు, నిరంజన్, రాజు, యాదగిరి, అశోక్, ప్రసాద్, నాగేష్, కొండల్ యాదవ్, లాలయ్య, రాజు, శ్రీనివాసులు, రవి, ఆర్యవైశ్య నాయకులు రాజయ్య, సంతోష్, కృష్ణ, అనిల్, రాఘవేందర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

సామాజిక హక్కుల కోసం నిరంతర పోరాటం

నాగర్‌కర్నూల్‌రూరల్: సామాజిక హక్కుల కోసం నిరంతర పోరాడుతామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయం వద్ద కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు బక్క కృష్ణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంతటి కాశన్న మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్య సాధన కోసం కులవివక్షతకు వ్యతిరేఖంగా కేవీపీఎస్ ఏర్పాటు అయ్యిందన్నారు. సత్యనారాయణ, బంగారయ్య, బక్క కృష్ణ, సూర్యనారాయణ, ప్రణయ్, యాదగిరి, వెంకట్‌రెడ్డి, కొ్ట్ర నవీన్ పాల్గొన్నారు.

అనాథశవానికి అంత్యక్రియలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో అనాథ వృద్ధురాలు పూసల వెంకమ్మ(80)మృతి చెందింది. గ్రామ నాయకులు స్పందించి అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, మాజీ వార్డు సభ్యులు గడ్డిగోపుల ఎల్లయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది మద్దిలేటీ, ఎల్లమ్మ, జ్యోతి, రవి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత: కేసు నమోదు

తెలకపల్లి: అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుందుభీ వాగు దాసర్లపల్లి గ్రామం నుంచి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎండబెట్లకు చెందిన శ్రీశైలం, మంతటి గ్రామానికి చెందిన ఎండీ ముత్తాజ, నాగర్‌కర్నూల్‌కు చెందిన చందులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మెడికల్‌లో మెరిసిన విద్యార్థినులు

చారకొండ: గ్రామానికి చెందిన విరబోమ్మ తన్మయిశ్రీ నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 545 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 2218 ర్యాంకు సాధించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందింది. సిర్సనగండ్ల గ్రామానికి చెందిన యాతం ప్రవళిక నీట్ ఫలితాల్లో 592 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు 1074 సాధించి, నల్గొండ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.